


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 74 | శనివారం 1 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 74 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 SATURDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


### అమరావతి పనుల్లో

## ఆ రెండూ కావాలంటున్న చంద్రబాబు..!



అమరావతి: ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఇవాళ మరోసారి సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మాణ పనుల పురోగతి ఎలా ఉంది, భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల పంపిణీ, ఇతర అంశాలపై సీఆర్డీఏ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎం వారికి కీలక ఆదేశాలు ఇచ్చారు. జాప్యం లేకుండా రాజధాని నిర్మాణ పనులు జరగాలని, నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి కావాలని అధికారుల్ని ఆదేశించారు.రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై ఇవాళ క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనే దానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని, ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు.నిర్మాణాల్లో వేగంతో పాటు, నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా, రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని, ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని కోరారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మరోవైపు రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానన్నారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు.

### ఎంపీ కేశినేని శివనాథ్ ను ఘనంగా సన్మానించిన..

## బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు



విజయవాడ సెంట్రల్ అక్టోబర్ 31:- బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎంపీ కేశినేని శివనాథ్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల బెజవాడ బార్ అసోసియేషన్ భవనం ఆధునీకరణకు రూ.30 లక్షలు ఎంపీ నిధుల నుంచి కేటాయించిన సందర్భంగా శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బార్ అసోయేషన్ కు తన సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజేయ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.భాషా, జనరల్ సెక్రటరీ కె.వి.రంగారావు, న్యాయవాదులు యెర్నేని వేదవ్యాస్, స్నేహ జైన్, ఆర్.రామకృష్ణ, చెన్నుపాటి ఉషారాణి లతోపాటు తదితరులు పాల్గొన్నారు...

## పొన్నూరు రూరల్ సి ఐ గా కృష్ణయ్య




రాయల్ జర్నలిజం (పొన్నూరు) అక్టోబర్ 31 : పొన్నూరు రూరల్ సి.ఐ గా పి. కృష్ణయ్య శుక్రవారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా గుంటూరు దిశా పోలీస్ స్టేషన్ నుండి కృష్ణయ్య పొన్నూరు రూరల్ సి.ఐ గాబదిలీ అయ్యారు. గతంలో ఆ స్థానంలో పనిచేసిన పి.కోటేశ్వరరావు ఏసీబీకి బదిలీ అయ్యారు.

### 'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష..

## ఏ టెస్టుకైనా సిద్ధం: జోగి రమేశ్

- సీఎం చంద్రబాబు, లోకేశ్ పై జోగి రమేశ్ ఫైర్
- నారా వారి సారా వ్యవహారం బయటపెట్టినందుకే కక్ష సాధింపు అని మండిపాటు
- తనను బద్నాం చేసి వైసీపీని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణ




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పై వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను 'నారా వారి సారా' వ్యవహారాన్ని బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తనను ఓ కేసులో ఇరికించి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.జోగి రమేశ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో నారా వారి సారా దందాను ఇబ్రహీంపట్నం కేంద్రానికి వెళ్లి మరీ ప్రజల ముందు ఉంచాను. అప్పటి నుంచే నాపై కుట్రలు మొదలుపెట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా పక్కదారి పట్టించేందుకే నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. చంద్రబాబు, లోకేశ్ నన్ను బద్నాం చేసి, వైసీపీని డ్యామేజ్ చేయాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు.ఈ క్రమంలో తాను ఏ విచారణకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "లై డిటెక్టర్ టెస్టుకు, సీబీఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా నేను సిద్ధం. తిరుమల వెంకన్న సన్నిధిలో ప్రమాణం చేస్తానని చెప్పాను. విజయవాడ దుర్గమ్మ వద్ద నా కుటుంబంతో సహా ప్రమాణం చేశాను. అయినా ఎవరూ స్పందించడం లేదు" అని జోగి రమేశ్ తెలిపారు. చంద్రబాబు తన హృదయాన్ని, వ్యక్తిత్వాన్ని గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేసు రిమాండ్ రిపోర్ట్‌లో తన పేరు లేనప్పటికీ, ఫేక్ వాట్సాప్ చాట్‌లు, వీడియోలను సృష్టించి తనపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు జనార్ధన్ అనే వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. "ఏ తప్పు చేయని జోగి రమేశ్ మీకు దొరికాడా? చంద్రబాబు, లోకేశ్ ఎల్లకాలం అధికారంలో ఉండరు. ఏదో ఒకరోజు చట్టం ముందు సమాధానం చెప్పాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయతీగా విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తుపాను ప్రభావిత కుటుంబాలకు నిత్యావసరాలు, నగదు అందజేత..



విజయవాడ ఈస్ట్ అక్టోబర్ 31:- పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న తుఫాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన సాయాన్ని అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. విజయవాడ రెవెన్యూ డివిజన్లోని 27 పునరావాస కేంద్రాలలో ఉన్న 348 కుటుంబాలకు జేసీ ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నిత్యావసరాలు, నగదు అందజేశారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, తో కలిసి ఆర్డీవో కే.చైతన్య, మాచవరం పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన 25 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ చక్కెర, కేజీ పామాయిల్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళదుంపలు అందజేశారు. వీటితోపాటు కుటుంబానికి గరిష్ఠంగా 3000 రూపాయల నగదును అందించారు...

## ఏపీలో రోగులకు ప్రైవేటు ఆస్పత్రుల గుడ్ న్యూస్..!





అమరావతి: ఏపీలో నెల రోజులుగా ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) పథకం కింద చికిత్సల కోసం వెళ్తున్న రోగులకు నిరాశే ఎదురవుతోంది. దీనికి కారణం స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ కు ప్రభుత్వం ఈ చికిత్సల కోసం చెల్లించాల్సిన రీయింబర్స్ మెంట్ మొత్తం చెల్లించకపోవడమే. దీంతో ఆయా ఆస్పత్రులు సేవల్ని నిలిపేశాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం తమకు బకాయి పెట్టిన రూ.2700 కోట్లు చెల్లిస్తే కానీ తాము ఎన్టీఆర్ వైద్య సేవల్ని పునరుద్ధరించబోమని ప్రైవేట్ ఆస్పత్రులు తేల్చిచెప్పేశాయి. దీంతో ప్రభుత్వం వారికి ప్రస్తుతానికి రూ.250 కోట్లు చెల్లించేందుకు ముందుకొచ్చింది. దీనికి ఆయా ఆస్పత్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో ఇవాళ మరో దఫా ప్రైవేటు ఆస్పత్రుల సంఘంతో ప్రభుత్వ వర్గాలు చర్చలు జరిపాయి. ఇవి ఫలించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.రాష్ట్రంలోని నెట్?వర్క్ ఆస్పత్రులతో జరిపిన చర్చలు సఫలం అయినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దీంతో నెట్?వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు సమ్మె విరమించేందుకు అంగీకరించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇందుకు గాను పది రోజుల్లో రూ.670 కోట్లు విడుదల చేసేందుకు ఏపీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. మరో 15 రోజుల్లో మిగిలిన బకాయిలు చెల్లిస్తామని వారికి హామీ ఇచ్చింది. దీంతో ఆస్పత్రులు వెనక్కి తగ్గాయి.ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు పేరుకుపోతున్న ఎన్టీఆర్ వైద్యసేవ బకాయిల్ని చెల్లించేందుకు అధికారులు ముందుకు రాకపోవడం, పలుమార్లు వినతులు పంపుతున్నా పట్టించుకోకపోవడంతో ఆస్పత్రుల్లో సేవలు నిలిపేసారు. అయితే ప్రస్తుతానికి 670 కోట్లు చెల్లించే హామీ ఇవ్వడంతో ఆస్పత్రులు సేవలు పునరుద్ధరించాయి. అన్న మాట ప్రకారం 10 రోజుల్లో ఈ మొత్తం చెల్లిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చని తెలుస్తోంది.

### వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

## భౌతికంగా హాజరుకావాల్సిందేనని ఆదేశం



న్యూఢిల్లీ : వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది.ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే.ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశువైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# రక్తదానం చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత :ఎస్పీ ఉమామహేశ్వర్

- రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పొయ్యండి
- విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయం





రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 31 : రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పొయ్యండని జిల్లా ఎస్పీ శ్రీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న సూర్య కాళి ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత రక్తదానం చేశారు. రక్తదానం చేసేందుకు విచ్చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, యువతతో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా మాట్లాడారు దానం చేసే ప్రతి ఒక్క "రక్తపు బిందువు" మరొకరికి ప్రాణం పొసే "అమృత బింధువు" అవుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశంలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి, శాస్త్రం చికిత్సల సమయంలో ఎంతో మందికి రక్తం యొక్క అవసరం ఉంటుందన్నారు. మనం దానం చేసే రక్తం అటువంటి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తరచుగా రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని, రక్తదానం చేయడం వలన శరీరంలో కొత్త రక్తం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి పళ్ళ రసం, పళ్ళు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణకు, శాంతియుత వాతావరణాన్ని కల్పించడానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు భద్రత కల్పించేందుకు చట్టాలను పరిరక్షించేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం నిర్వహించే విధులు గురించి, ప్రస్తుత చట్టాల గురించి యువతకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. స్మృతి పెరడ్, అమరవీరుల గ్రామాలను సందర్శించడం, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించుకోవడం, పోలీస్ సిబ్బంది అమరవీరుల కుటుంబాలకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం, ఓపెన్ హౌస్ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వాటిలో భాగంగా ఈ రోజు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. ముఖ్యంగా పోలీసులు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణతోపాటు సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణాంతకరమైన వ్యాధులు, మెడికల్ ఎమర్జన్సి, ఇతర ఆపద సమయాలలో రక్తం దొరకక చాలా మంది మరణిస్తున్నారని, మన దేశంలో, రాష్ట్రంలో రక్తపు నిల్వల కొరత ఉందని, మనం దానం చేసే ప్రతి ఒక్క "రక్తపు బిందువు" మరొకరికి ప్రాణం పొసే "అమృత బింధువు" అవుతుందన్నారు. ప్రతి పౌరుడు రక్తదానం చెయ్యడం బాధ్యతగా భావించాలన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం కొరత ఏర్పడకుండా రక్తదానం చేయుటకు మనం ముందుండాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా జిల్లా అడిషనల్ డిహెచ్ఎంఒ వి.సొమ్లు నాయక్ గారు, బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు గారు, ఏఆర్ డిఎస్పి పి.విజయ సారధి గారు, ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ గారు, బాపట్ల పట్టణం ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు గారు, వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీకాంత్ గారు, చీరాల ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ భరత్, రాజేష్ లు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రాష్ట్రీయ ఏక్తా దివస్"




రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 31 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అక్టోబర్ 31న శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రాష్ట్రీయ ఏక్తా దివస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ పుష్పమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బంది, విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేపించి తదుపరి "రన్ ఫర్ యూనిటీ" (జాతీయ సమైక్యత పరుగు) కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 2 కిలోమీటర్ల వరకు జరిగిన జాతీయ సమైక్యత పరుగులో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి బాపట్ల పట్టణంలోని చీలి రోడ్డు మీదుగా ఫ్లై ఓవర్ వరకు జాతీయ సమైక్యత పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి ప్రారంభమైన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఈ రోజుతో ముగుస్తున్నాయన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని "రాష్ట్రీయ ఏక్తా దివాస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ చరిత్రలోనే అపూర్వమైన నాయకుడని అతని యొక్క దూర దృష్టి, ధైర్యం వలన స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో ఉన్న560 సంస్థానాలను ఏకం చేసి అఖిలభారత నిర్మాణానికి పునాది వేయడం జరిగిందని తెలిపారు. ఐక్యత లేకుండా బలం లేదు.., బలం లేకుండా పురోగతి లేదు..., అనే సిద్ధాంతం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నమ్మి ఆచరించటం వలన దేశంలో శాంతి, సోదర భావం నెలకొన్నాయని తెలిపారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం శాంతి భద్రతల గురించి, దేశ భద్రత గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికని తెలిపారు. పోలీస్ వ్యవస్థ అనేది కేవలం చట్టాన్ని అమలు చేయడానికి మాత్రమే కాకుండా ప్రజలకు రక్షణ కారకులుగా, శాంతి దూతలగా, దేశ పురోగతిలో భాగస్వాములై ఉన్నారని, ఈ పరుగు ద్వారా ఐక్యత భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని



తెలిపారు. భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి, మొదటి హోం మంత్రిగా పనిచేసిన భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని 2014 వ సంవత్సరం నుండి "రాష్ట్రీయ ఏక్తా దివస్" గా దేశమంత నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ పి.విజయ సారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పట్టణ సీఐ ఆర్.రాంబాబు, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సీఐ బి.హరికృష్ణ, ఆర్ఐ లు షేక్.మౌలుద్దీన్, శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పొంగి పొర్లుతున్న కాలువలు, వాగులను డ్రోన్ ల ద్వారా పరివేక్షించాలి: కాటంనేని భాస్కర్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 31 : తుఫాను ప్రభావం వల్ల పొంగిపొర్లుతున్న వాగులు ,కాలువలు సజావుగానీటి ప్రవాహం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అర్.టి.జి.ఎస్ మరియు ఐ.టి కార్యదర్శి కాటంనేని భాస్కర్ కోస్తా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక అమరావతి సచివాలయం నుండి కోస్తా జిల్లాల కలెక్టర్లతో తుఫాను ప్రభావం వల్ల కాలువల పర్యవేక్షణ, మరమ్మత్తులు, ముంపుప్రాంతాల్లో నీటిని తొలగించ డానికితీసుకోవలసిన చర్యల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్.టి.జి.ఎస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల కోస్తా జిల్లాలలో పొంగిపొర్లుతున్న కాలువలు, వాగుల మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్లకు చెప్పారు. కోస్తా జిల్లాలలో పొంగి పొర్లుతున్న కాలువలు, వాగులను డ్రోన్ ల ద్వారా పరివేక్షించాలని ఆయన చెప్పారు. కోస్తా జిల్లాలలో తుఫాను ప్రభావం వలన నష్టపోయిన బాధితులకు పరిహారం అందించి నివేదికలను వెంటనే పంపించాలని ఆయన చెప్పారు. బాపట్ల నుండి వీడియో కాన్ఫరెన్స్కి పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూజిల్లాలో రాబోయే 48 గంటల్లో పొంగిపొర్లుతున్న వాగులు, కాలువల నీటి ప్రభావం సాధారణ స్థితికి వస్తుందని ఆయన చెప్పారు. పర్చూరు వాగుకు సంబంధించి కానుటూర్ మ్యాప్ ను ఇప్పించవల సిందిగా కలెక్టర్ కోరారు. జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకున్నా మని ఆయన చెప్పారు. బాపట్లజిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు




వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ వ్యవసాయశాఖ ఏ.డి అన్నపూర్ణ తదిత రులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 31 : ప్రభుత్వ



ఆలోచనలకు తగినట్టుగా ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వహించాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు టి.కస్తూరి బాయ్ తెలిపారు. జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు పట్టిక, పలు దస్త్రాలను ఆమె పరిశీలించి సంతకాలు చేశారు. ప్రభుత్వం ఆశించిన మాదిరిగా మీరంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలన్నారు. ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రజలలోకి తీసుకువెళ్లా లన్నారు. జిల్లా పరిపాలన వ్యవస్థకు అనుబంధంగా పని చేయాల్సిన బాధ్యత సమాచారం శాఖపై ఉందన్నారు. సిబ్బంది అందరూ కార్యాలయపు సమయాపాలనను తప్పక పాటించాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చెప్పారు. కార్యాల యమునకు వచ్చే ఉత్తర ప్రత్యుత్తరముల సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలకు ఎటువంటి అంతరా యం కలగకుండా సిబ్బంది పని చేయాలన్నారు. సిబ్బంది అందరూ అధికారి సూచనల మేరకు సంతోషకరమైన వాతావరణంలో పని చేసి, వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి పి వెంకట్రమణ, జిల్లా పౌర సంబంధాల అధికారి టి మోహన్ రాజు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు షేక్ మస్తాన్ మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్పీ నేతృత్వంలో నిర్వహించిన “క్యాండిల్ ర్యాలీ”

- అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నినాదాలతో మార్మోగిన పట్టణ వీధులు
- చక్కని ప్రదర్శన కనపరిచిన పోలీస్ బ్యాండ్ బృందం



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 31 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శుక్రవారం బాపట్ల పట్టణంలో పోలీస్ అమరుల సంస్కరణార్థం పోలీస్ అధికారులు, సిబ్బంది పట్టణ ప్రజలు విద్యార్థులతో “క్యాండిల్ ర్యాలీ” నిర్వహించారు. ఎస్పీ జెండా ఊపి ర్యాలీని పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గడియార స్తంభం సెంటర్ వరకు అమరవీరులకు జోహార్లు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారోత్సవాలు జరుపుకున్నామని, అమరుల త్యాగాలను మననం చేసుకుంటూ ఈ కార్యక్రమాలు జరిగాయని, ముఖ్యంగా అమరుల కుటుంబాలకి మేము ఎప్పుడు అండగా ఉన్నామనే భరోసాను



వారిలో కల్పించడానికి ఈ కార్యక్రమాలని జరుపుతామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులలో, యువతలో చట్టం పట్ల దాని అమలు తీరు పట్ల కూడా అవగాహన కలగడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించామని, స్మృతి పెరేడ్ తో ప్రారంభమైన ఈ వారోత్సవాలు విద్యార్థులతో వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరం, మారథాన్, వాక్ థన్ కార్యక్రమాలు, డిబేట్ పోటీలు, అమరుల కుటుంబాలను పరామర్శించి సన్మానించడం, వారి త్యాగాలను అందరికీ తెలిసే విధంగా పోస్టర్స్, ఫ్లెక్సీలు ప్రచురించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వారి త్యాగాలను తెలపటం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ



క్యాండిల్ ర్యాలీ ద్వారా పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి వారోత్సవాలకు ముగింపు పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలకు విద్యార్థులకు చక్కని సంగీతాన్ని అందించిన పోలీస్ బ్యాండ్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ ఆర్ డీఎస్పీ విజయ సారథి, పట్టణ సీఐ రాంబాబు, రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ, రూరల్ పిఎస్ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీకాంత్, పట్టణ ఎస్సైలు, రూరల్ ఎస్సై, ఏ ఆర్ ఎస్ ఐ లు వారి సిబ్బంది, బ్యాండ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్ చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారు... అంబటి మురళీకృష్ణ



రాయల్ జర్నలిజం (పొన్నూరు) అక్టోబర్ 31 : గత సంవత్సరం పండించిన పంటలకు రేటు లేక, పెట్టుబడి సాయం అందక నష్టాలపాలై అప్పులు చేసి ఈ సంవత్సరం వేసిన అపరాల పంటలు మొలక దశలోనే మోంథా తుఫాను వల్ల ముంపుకు గురై, ఉడకెత్తడం వల్ల రైతులు పంట నష్ట పోయారని, పెట్టుబడి కోసం చేసిన అప్పు పెను భారంగా మారి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వం చేసి ఉంటే రైతుకు కొద్దిపాటి ఊరట దొరికేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని పొన్నూరు వైసీపీ సమన్వయ కర్త అంబటి మురళి చెప్పారు. శుక్రవారం కాకాని మండల నాయకులు, రైతులతో కలసి మండలంలో ముంపుకు గురైన అపరాల పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టం సంభవించిన ప్రతి రైతునీ ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని, నష్ట పోయిన ప్రతి ఎకరాకూ తక్షణ సాయం కింద రూ.20,000, మరో రూ.30,000 వడ్డీలేని ఋణం ఇచ్చి రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం తక్షణ బాధ్యతగా ఇకనుండైనా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గత వైసీపీ పాలనలో రైతు సంక్షేమం దృష్ట్యా ఉచిత పంటల బీమా కోసం 7000 కోట్లు ప్రభుత్వం చెల్లించి, ప్రతి సంవత్సరం రైతు భరోసా రూపంలో పెట్టుబడి సాయం అందించి రైతులకు వ్యవసాయం పై భరోసా ఇచ్చిన జగన్ గారిని ఈరోజు ప్రతి రైతూ గుర్తు చేసుకుంటున్నాడని ఆయన తెలియజేశారు. పంట నష్టం సంభవించిన ప్రతి రైతు వివరాలు పారదర్శకంగా నమోదు చేసి,ఎలాంటి వివక్షా లేకుండా నష్టపరిహారం అందజేయాలని కోరారు. అలా జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపట్టి ప్రతి రైతుకూ న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, పార్టీ నాయకులూ పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావితప్రాంత ప్రజలకు బియ్యం, నిత్యావసరాలను పంపిణీచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



రాయల్ జర్నలిజం (పొన్నూరు) అక్టోబర్ 31 : తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు, నియోజకవర్గం లోని తుఫాను ప్రభావిత ప్రాంతములలోని ప్రజలకు నిత్యావసరాలను అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశానుసారం ప్రభుత్వం జీవో జారీ చేసిందని, అ0దునిమిత్తం నిత్యవసర సరుకులుగా బియ్యం 25%న్రస్త్ర% , కందిపప్పు 1kg, వంటనూనె 1kg, ఉల్లిపాయలు 1kg, బంగాళా దుంపలు 1kg, చక్కర 1kg, లబ్ధిదారులకు అందజేయవలెనని నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచనలు మేరకు శుక్రవారం పట్టణంలోని,16,17,18,19,20,7,8,9,వార్డుల లోని , 380 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులను అందుకున్న లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి, స్థానిక శాసన సభ్యులు ధూళిపాళ నరేంద్రకుమార్ కి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# భాగస్వామ్య సదస్సు సక్సెస్ కోసం పెద్దయెత్తున ఏర్పాట్లు

- నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న సదస్సు ఏర్పాట్లపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష
- ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది హాజరవుతారని వెల్లడి

**విశాఖపట్టణం:**
వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనలో భాగంగా నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు విజయవంతమయ్యేలా పెద్దయెత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది అతిథులు విచ్చేస్తున్నారని, అంబాసిడర్లు, కాన్సులేటర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు అందులో ఉంటారని పేర్కొన్నారు. కావున అధికారులంతా సమన్వయం వహించి, అంకితభావంతో పని చేయాలని, ఇప్పటి నుంచే పనిలో నిమగ్నమవ్వాలని నిర్దేశించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు జరుగుతుందని, ఇప్పటి నుంచే అధికారులు వేదిక వద్దకు వెళ్లి చేయాల్సిన పనులపై అవగాహన పెంచుకోవాలని, సీఐఐ అధికారులతో సమ్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో సన్నాహక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలి.. ఓ మధురానుభూతిగా నిలవాలి**

దేశ, విదేశాల నుంచి వచ్చే అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలని, ఆ దిశగా ప్రోటోకాల్ వ్యవహారాలు ఉండాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ ల వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్కులు పెట్టాలని, వచ్చే అతిథులకు కళాకారుల ద్వారా సంప్రదాయ రీతిలో స్వాగతం పలికాలన్నారు. స్థానిక సంప్రదాయాలను పరిచయం చేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు. ఈ




మేరకు సంబంధిత అధికారులు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు చేపట్టాలని, వచ్చిన అతిథులకు ఈ సదస్సు ఓ మధురానుభూతిగా నిలవాలని పేర్కొన్నారు. వారు వచ్చి వెళ్లే వరకు గౌరవంగా చూసుకోవాలని, కార్యక్రమ షెడ్యూల్ ఇతర వివరాలను వారికి ముందుగానే లైజన్ అధికారుల ద్వారా అందజేయాలని సూచించారు. ఎక్కడా సమన్వయ లోపం, అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నగర సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పచ్చని మొక్కలను నాటాలని, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, కార్యక్రమ నిర్వహణ, షెడ్యూల్, ఇతర వివరాలతో కూడిన హోర్డింగ్ లు పెట్టాలని, అతిథులకు కాఫీ టేబుల్ బుక్స్, టూరిస్ట్ మ్యాన్యువల్ బుక్స్ అందజేయాలని సూచించారు.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డెలిగేట్స్ కిట్ల అందజేత, పాసుల జారీ సజావుగా సాగాలి**

సదస్సు రెండు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో వచ్చిన అతిథులు, పర్యాటక ప్రాంతాలను, స్థానిక ఆలయాలను సందర్శించే అవకాశం ఉందని, కావున నగర సుందరీకరణ, పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ఆతిథ్య కార్యక్రమాలకు పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదిక వద్ద హార్టీకల్చర్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ మేట్ వేయాలని, ఆకర్షణీయంగా ఉండేలా పచ్చని మొక్కలను ఏర్పాటు చేయాలని చెప్పారు. మూడు వేల మంది రాకపోకలు, సీటింగ్, భోజన, వసతి ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్ల నిర్వహణ ఏర్పాట్లను ప్రణాళికాయుతంగా చేసుకోవాలని, లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశంలోనూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా సాంకేతికతను వినియోగించాలని, డెలిగేట్ కిట్స్, పాసుల జారీ, ప్రధాన సదస్సు, అనుబంధ సదస్సులు, బ్రేక్ అవుట్ సెషన్ల నిర్వహణ విషయంలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు.

**రాకపోకలు, పార్కింగు వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలి**

ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం పైభాగంలో పీఎం, సీఎం, ఉప రాష్ట్రపతి నేరుగా ల్యాండ్ అయ్యేలా హెలీప్యాడ్ లు సిద్ధం చేయాలని, అక్కడ నుంచి ప్రధాన వేదిక వద్దకు చేరుకునే మార్గాలను వేయాలని, ఇతర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర రాజకీయ, అధికార, వ్యాపార ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని, వారి వాహనాల రాకపోకలు, పార్కింగ్ వసతి తదితర అంశాలను జాగ్రత్తగా డీల్ చేయాలని పేర్కొన్నారు. పీఎం, సీఎం గ్రీన్ రూమ్ లు, బోర్డు, మీటింగు రూములను పక్కాగా సిద్ధం చేయాలని, బ్యాక్ ఆఫీసులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు సదస్సు వద్దే ఉంటారని, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని, దానికి తగ్గట్టుగా అధికారులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ విభాగాలు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఉంటుందని, అక్కడ నుంచే అన్ని రకాల సహాయ, సహకారాలు అందుతాయని అధికారులకు చెప్పారు.

# ‘ముస్తాబు’ పటిష్టంగా అమలుకావాలి

- విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు వర్తింపు
- శ్రద్ధ పెడితే కార్యక్రమం విజయవంతం: జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

**పార్వతీపురం, :**
జిల్లాలో ముస్తాబు కార్యక్రమం పటిష్టంగా అమలుకావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే కార్యక్రమం తప్పనిసరిగా విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముస్తాబు కార్యక్రమం అమలుపై ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రధానమైన వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించేందుకు ముస్తాబు అనే కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులతో పాటు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఇది వర్తిస్తుందనితేల్చి చెప్పారు. సాధారణంగా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా చాలా వరకు వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. అలాగే, వారిలో శారీరక దృఢత్వం కొరకు ఉదయం యోగా, సాయంత్రం ఆటలను ఆడించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాదని, ప్రైవేట్ విద్యా సంస్థలు ఆచరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముస్తాబు కార్యక్రమం ఒక్క రోజుతో ముగిసేది కాదని, ప్రతి రోజా పక్కాగా నిర్వహించవలసిన కార్యక్రమంగా భావించాలని కలెక్టర్ ఆదేశించారు.

**శుభ్రతే ఆరోగ్యం... ఆరోగ్యమే ఆయుస్సు.. అదే “ముస్తాబు”**


పిల్లల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు




అలవాట్లను పెంపొందించేందుకు ‘ముస్తాబు’ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. పాఠశాల తరగతి గదిలోకి విద్యార్థులు ప్రవేశించే ముందే వారి పరిశుభ్రతను తనిఖీ చేయడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశమని పేర్కొన్నారు. ప్రతి తరగతికి ప్రతి రోజు ఇద్దరు విద్యార్థులను లీడర్లుగా నియమిస్తారని, వీరు తోటి విద్యార్థుల ముఖం,తల, చేతులు, గోర్లు తదితర భాగాలు, డ్రెస్, కాలర్ వంటివి శుభ్రంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసి ‘పాస్’ లేదా ‘ఫెయిల్’ నిర్ధారిస్తారని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను వెనక్కి పంపి, తరగతి గది ముందే ఏర్పాటు చేసిన బకెట్, నీళ్లు, సబ్బు, తువ్వాలు, అద్దం, దువ్వెన వంటి వసతులను ఉపయోగించి శుభ్రపరుచుకునేలా ప్రోత్సహిస్తారని వివరించారు. శుభ్రతను ధ్రువీకరించుకున్న తర్వాతే తరగతి గదిలోకి అనుమతిస్తారని స్పష్టం చేశారు. అలాగే, మధ్యాహ్న భోజనానికి ముందు కూడా మరో ఇద్దరు లీడర్లు విద్యార్థుల చేతులను, గోళ్లను శుభ్రంగా కడుక్కున్నారా లేదా అని తనిఖీ చేస్తారని,పాస్ అయిన వారికి మాత్రమే భోజనం అందిస్తారని, లేనివారు శుభ్రపరచుకున్న అనంతరం భోజనం అందిస్తారని అన్నారు. తద్వారా ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకురావాలనేది లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది విద్యార్థులకే కాదని, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM


# నియోజకవర్గంలో అర్హులైన 84 మంది లబ్ధిదారులకు విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 31 : సీయం సహాయ నిధి నుండి రూ. 46,01,179/- విలువ గల చెక్కులు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా శుక్రవారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో అర్హులైన 84 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

**సీయం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:-**


1. బాపట్ల పట్టణం రైలుపేట కి చెందిన బోనిగాల శైలజ కి రూ.3,54,148/-
2. కర్లపాలెం మండలం పెరలి గ్రామానికి చెందిన మునగ నాగజనేయులు కి రూ. 2,63,024/-
3. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని యుగంధర్ కి రూ. 2,50,000/-
4. బాపట్ల పట్టణం ఉప్పరపాలెంకి చెందిన సురగని వెంకట రమణమ్మ కి రూ. 1,72,668/-
5. బాపట్ల పట్టణం బాలకృష్ణపురం కి చెందిన ముప్పవరపు రమాదేవి కి రూ.1,38,535/-
6. బాపట్ల పట్టణం శృంగారపురం కి చెందిన తన్నీరు మారుతి రావు కి రూ.1,28,623/-
7. బాపట్ల మండలం మహాత్మాజీపురం గ్రామానికి చెందిన ఆచంట సుజాత కి రూ.10,5,568/-
8. బాపట్ల పట్టణం రైలుపేట కి చెందిన మద్దిబోయిన భవనారాయణ కి రూ. 1,05,452/-9. కార్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన ఇమసబతిని నరసింహారావు కి రూ. 1,01,472/-
10. బాపట్ల మండలం తూర్పు బాపట్ల గ్రామానికి చెందిన వుసా భిక్షాలు కి రూ. 10,0,495/-
11. బాపట్ల మండలం ఆదర్శనగర్ గ్రామానికి చెందిన దండుప్రోలు హరిబాబు కి రూ.86,129/-
12. బాపట్ల పట్టణం రైలుపేట కి చెందిన అలుక యోహాన్ కి రూ.75,916/-
13. బాపట్ల పట్టణం శృంగారపురంకి చెందిన తిరుమలశెట్టి చిరంజీవి కి రూ.75,500/-
14. బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన మున్నం పోలేరమ్మ కి రూ.67,761/-




15. పిట్టలవానిపాలెం మండలం జి.ఎన్.పాలెం గ్రామానికి చెందిన వాలి సుబ్బారెడ్డి కి రూ. 62,700/-
16. బాపట్ల పట్టణానికి చెందిన పొట్టూరి సత్యనారాయణ కి రూ. 60,000/-
17. బాపట్ల మండలం చిల్లరగోల్లపాలెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ కిరణ్ కి రూ. 58,030/-
18. బాపట్ల పట్టణం దగ్గుమల్లివారిపాలెం కి చెందిన దగ్గుమల్లి సంసాను కి రూ. 56,441/-
19. పిట్టలవానిపాలెం మండలం భవనంవారిపాలెం గ్రామానికి చెందిన తుల్లూరి రామకృష్ణ కి రూ. 56,310/-
20. బాపట్ల పట్టణం సరోజిని కాలనీకి చెందిన నూనె నాగజ్యోతి కి రూ. 56,038/-
21. బాపట్ల మండలం చుండూపల్లి గ్రామానికి చెందిన జస్తి రాజ్యలక్ష్మి కి రూ. 54,000/-
22. బాపట్ల పట్టణం భీమవరిపాలెం కి చెందిన జిట్టా కన్య కుమారి కి రూ.52,829/-
23. బాపట్ల మండలం ఆశోదివారిపాలెం గ్రామానికి చెందిన మేడిబొయిన రామచంద్ర రెడ్డి కి రూ. 52,300/-
24. బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి చిన్న రామ అంజయ కి రూ.51,419/-
25. బాపట్ల పట్టణం 3వ వార్డు, రైలుపేట కి చెందిన ఇందెటి వీరమ్మ కి రూ.51,150/-
26. బాపట్ల మండలం నరసయ్యపాలెం గ్రామానికి చెందిన కోమర్నేని ఉమామహేశ్వరి కి రూ. 51,084/-
27. బాపట్ల పట్టణం వివేకానంద కాలనీ కి చెందిన పెరుమళ్ళ జయలక్ష్మి కి రూ.51,000/-
28. బాపట్ల పట్టణం భావపురి నగర్ కి చెందిన నుకాసాని పద్మ కి రూ. 50,569/-
29. బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన కడవకుదురు నాగరాజు కి రూ 50,541/-
30. బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన ఆరే అన్నపూర్ణ కి రూ.50,341/-
31. బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన పుట్టా పావని కి 46,127/-
32. బాపట్ల పట్టణం భీమవరిపాలెంకి చెందిన కరుమురి శ్రీనివాసరావు కి రూ. 45,537/-
33. కార్లపాలెం మండలం ఎం.వి.రాజుపాలెం గ్రామానికి చెందిన షేక్ ఫిరా కి రూ. 43,834/-
34. బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం గ్రామానికి చెందిన రావి శ్రీనివాస రెడ్డి కి రూ. 42,450/-
35. బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన అచ్చుకోలు లలిత కి రూ.42,191/-
36. బాపట్ల పట్టణం భీమవరిపాలెం కి చెందిన ఎ. సాయి కామాక్షమ్మ కి రూ.42,000/-
37. కార్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన మంచాల శ్రీదేవి కి రూ.42,200/-
38. బాపట్ల పట్టణం కొత్తపాలెం కి చెందిన దేవి వీరాంజనేయ రెడ్డి కి రూ.42,200/-
39. బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన కోనప రెడ్డి శ్రీనివాసరావు కి రూ.41,870/-
40. బాపట్ల పట్టణం శృంగారపురం కి చెందిన తన్నీరు ధన లక్ష్మి కి రూ.41,135/-
41. బాపట్ల మండలం అడవిపల్లెపాలెం గ్రామానికి చెందిన పిక్కి సమీర కి రూ. 41,200/-
42. బాపట్ల మండలం భర్తిపుడి గ్రామానికి చెందిన నెలాతురి భాగ్యశ్రీ కి రూ.41,112/-
43. బాపట్ల పట్టణం గులాం హుస్సేన్ తోట కి చెందిన ఉప్పాల హరి బాబు కి రూ.41,084/-
44. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కాకుమాను రుతమ్మ కి రూ.40,852/-
45. బాపట్ల పట్టణం కొత్తపేటకి చెందిన కంచర్ల దేవయ్య కి రూ. 40,800/-
46. బాపట్ల మండలం అడవి పల్లి పాలెం కృపానగర్ గ్రామానికి చెందిన ధోని నూకరాజు కి రూ. 40,541/-
47. బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన వల్లభూని వెంకటేశ్వరరావు కి రూ. 40,350/-
48. బాపట్ల మండలం దరవాద కొత్తపాలెం కి చెందిన కోకి మహాలక్ష్మి కి రూ 40,350/-
49. బాపట్ల పట్టణం మాయా బజార్ కి చెందిన మలిశెట్టి పుల్లయ్య కి రూ.40,350/-



50. బాపట్ల పట్టణం వార్డ్-17, అక్బర్ పేట కి చెందిన జంగం ప్రవీణ్ కి రూ.40,350/-
51. బాపట్ల మండలం ముత్తయపాలెం గ్రామానికి చెందిన తాత రాముడు కి రూ. 40,000/-
52. బాపట్ల పట్టణం రామకృష్ణ పురం కి చెందిన షేక్ సల్మా నహిద్ కి రూ.37,142/-






53. బాపట్ల పట్టణం పాడిసన్ పేటకి చెందిన జొన్నలగడ్డ తనుజ కి రూ. 35,000/-
54. పిట్టలవానిపాలెం మండలం జి.ఎన్.పాలెం గ్రామానికి చెందిన వల్లు కోటేశ్వరరావు కి రూ. 31,514/-
55. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన దుంపల పద్మ కి రూ.30,786/-
56. బాపట్ల మండలం ముత్తయపాలెం గ్రామానికి చెందిన పేర్ల శివ నాగరాజు కి రూ. 30,998/-
57. బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన కుర్రా స్వాములు కి రూ. 30,785/-
58. బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామం జె.పి.నగర్ కి చెందిన కేసన వెంకాయమ్మ కి రూ.30,584/-
59. బాపట్ల పట్టణం 14వ వార్డ్ కి చెందిన 14వ వార్డు షేక్ యాసిన్ కి రూ.30,541/-
60. బాపట్ల మండలం పిన్నిబోయినవారిపాలెం గ్రామానికి చెందిన పిన్నిబోయిన వెంకటేశ్వర్లు కి రూ. 30,541/-
61. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన అతేటి వెంకమ్మ కి రూ.30,514/-
62. బాపట్ల మండలం పిన్నబోయినవారిపాలెం గ్రామానికి చెందిన గోనబోయిన భార్గవ్ రామ్ కి రూ . 30,423/-
63. బాపట్ల పట్టణం మున్నంవారిపాలెం కి చెందిన కోటిపల్లి భార్గవి కి రూ. 28,400/-
64. బాపట్ల మండలం దరివాద కొత్తపాలెం కి చెందిన మున్నం పోలిరెడ్డి కి రూ.27,813/-
65. బాపట్ల పట్టణం శ్రీనివాసనగర్ కి చెందిన తుపాకుల నాగజ్యోతి కి రూ. 27,114/-
66. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన తడిబోయిన విజయ కుమార్ కి రూ. 26,748/-
67. బాపట్ల మండలం బేతపుడి గ్రామానికి చెందిన కోటా లక్ష్మి కి రూ. 25,699/-
68. బాపట్ల మండలం అడవిపల్లెపాలెం గ్రామానికి చెందిన నవులూరి గంగ కి రూ. 25,541/-
69. బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఒక్కల్లగడ్డ సాంబశివరావు కి రూ.25,166/-
70. కార్లపాలెం మండలం కార్లపాలెం గ్రామానికి చెందిన ఆట్ల శ్రీనివాస రెడ్డి కి రూ.25,000/-
71. బాపట్ల పట్టణం దగ్గుమల్లివారిపాలెం కి చెందిన సలగల విజయరాజు కి రూ.25,000/-
72. బాపట్ల మండలం అడవిపల్లెపాలెం గ్రామానికి చెందిన డోని జ్యోతి కి రూ. 24,695/-
73. బాపట్ల మండలం అడవి పల్లి పాలెం గ్రామానికి చెందిన చుక్క మల్లేశ్వరి కి రూ.23,920/-
74. కార్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన ఉంద్రాకొండ వెంకటేశ్వరమ్మ కి రూ.23,795/-
75. బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన పువ్వాడ దుర్గాప్రసాద్ కి రూ.20,524/-
76. బాపట్ల మండలం అడవిపల్లెపాలెం గ్రామానికి చెందిన వంక నాగరాజు కి రూ.20,541/-
77. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన గాలి ఆనంద కుమారి కి రూ.20,000/-
78. బాపట్ల మండలం జిళ్ళేలమూడి గ్రామానికి చెందిన షేక్ అమీర్ బాషా కి రూ.20,000/-
79. పిట్టలవానిపాలెం మండలం జి.ఎన్.పాలెం గ్రామానికి చెందిన నర్రా కుమార్ స్వామి కి రూ. 18,819/- 80. కార్లపాలెం మండలం పెరలి గ్రామానికి చెందిన షేక్ మొహిద్దీన్ కి రూ.17,000/-
81. కార్లపాలెం మండలం ఎం.వి. రాజులపాలెం గ్రామానికి చెందిన పిట్టు మురళి కృష్ణ రెడ్డి కి రూ.16,000/-
82. బాపట్ల పట్టణం ఇస్లాంపేట కి చెందిన షేక్ అబ్దుల్ బాసిత్ కి రూ.15,000/-
83. బాపట్ల మండలం పిన్నిబోయినవారిపాలెం గ్రామానికి చెందిన పిన్నిబోయిన సోవమ్మ కి రూ 15,000/-
84. బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన బజారు శ్రీనివాసరావు కి రూ.14,000/-

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్, ఏ రోజు ఏ సబ్జెక్ట్ – ఈ సారి కొత్తగా..!!



హైదరాబాద్: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది. గతం కంటే ఈ సారి పరీక్షలు ముందుగానే జరగనున్నాయి. ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వెసులు బాటు కల్పించేలా పరీక్షల నిర్వహణ పైన నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఈ పరీక్షలు ప్రారంభమై మార్చి 18 వరకు కొనసాగుతాయని ఇంటర్ బోర్డ్ తెలిపింది. ఇక ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఈ పరీక్షలు ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తి కానున్నాయి.ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ను బోర్డు ప్రకటించింది. జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపింది. ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 25: పార్ట్ 1 (సెకండ్ లాంగ్వేజ్ –1), ఫిబ్రవరి 27: పార్ట్ 2 – ఇంగ్లీష్ పేపర్ –1, మార్చి 02: మ్యాథ్స్ 1ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్, మార్చి 5: మ్యాథ్య పేపర్ 1బీ, జువాలజీ, హిస్టరీ –1, మార్చి 9: ఫిజిక్స్, ఎకానమిక్స్ –1, మార్చి 03: కెమిస్ట్రీ, కామర్స్..మార్చి 17: మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ – 1 జరగనున్నాయి.అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల షెడ్యూల్..ఫిబ్రవరి 26: పార్ట్ 2 (సెకండ్ లాంగ్వేజ్ –2), ఫిబ్రవరి 28: పార్ట్ 1 – ఇంగ్లీష్ పేపర్ –2, మార్చి 03: మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ –2, మార్చి 6: మ్యాథ్య పేపర్ 2బీ, జువాలజీ, హిస్టరీ –2, మార్చి 10: ఫిజిక్స్, ఎకానమిక్స్ –2, మార్చి 13: కెమిస్ట్రీ, కామర్స్ –2, మార్చి 16: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ 2, మార్చి 18: మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ – 1 జరుగుతాయి.ఇక.. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 లక్షల 50 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఫిబ్రవరిలో జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను ప్రభుత్వ కళాశాలల్లోనే నిర్వహించేలా బోర్డు చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ సెక్టార్ కాలేజీలను ప్రాక్టికల్ సెంటర్లను మినహాయించాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగానే ప్రాక్టికల్స్ షెడ్యూల్?ను సిద్ధం చేసింది. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సుమారు 4.20 లక్షలకు పైగా విద్యార్థులు హాజరు కానున్నారు.

# దూసుకొస్తున్న మరో అల్పపీడనం, ఈ సారి ఆ జిల్లాల్లో – తాజా హెచ్చరికలు..!



హైదరాబాద్:తెలుగు రాష్ట్రాలకు వర్షాలు వీడటం లేదు. మొంథా తుఫాను ప్రభావంతో రెండు రాష్ట్రాలకు భారీగా నష్టం జరిగింది. ఏపీలో ప్రాధమికంగా తుఫాను నష్టం రూ 5,265 కోట్లుగా అంచనా వేసారు. అటు తెలంగాణలోనూ నష్టం భారీగా ఉంది. వరంగల్ తో సహా పలు ప్రాంతాల్లో వరదలు ముంచేసాయి. కాగా, ఇదే సమయంలో వాతావరణ శాఖ తాజా అలర్ట్ తో మరోసారి టెన్షన్ మొదలైంది. మరో అల్ప పీడనం ఏర్పడనుందనే అంచనాలతో పాటుగా భారీ వర్షాల పైన అలర్ట్స్ జారీ అవుతున్నాయి.తెలుగు రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే తుఫాను మొంథా నుంచి కోలుకుంటోంది. అయితే, మరో తాజా సమాచారం ఇప్పుడు కలవరపాటుకు గురి చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం నవంబర్ 4న బంగాళాఖాతంలో మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. వచ్చే నెల 4న బంగాళా ఖాతంలో అండమాన్ ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఈ సారి ఉత్తరాంధ్ర లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇప్పటి వరకు తుఫాను కారనంగా పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా.. పలు ప్రాంతాల్లో గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. తుపాన్ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముంపు ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించింది. ప్రస్తుతం మొంథా తుపాను తీరం దాటింది. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు.బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడబోతుందని.. అది తీవ్ర వాయుగుండంగా మారి ఏపీ వైపునకు దూసుకొచ్చే అవకాశం ఉందనే వాతావరణ శాఖ తాజా అలర్ట్స్ తో అధికార యంత్రాంగం అప్రమత్తం అవుతోంది. బంగాళాఖాతంలో బలమైన ద్రోణి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది 31వ తేదీకి ఆవర్తనంగా మారుతుంది. నవంబర్ 1వ తేదీకి ఒక అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ అల్పపీడనం తూర్పు బంగాళాఖాతంలో, థాయిలాండ్ పక్కన ఏర్పడుతుంది.ఇది క్రమంగా.. పశ్చిమం వైపు కదులుతుంది. అది దిశమార్చుకోకుండా అలానే ముందుకు వస్తే.. ఏపీలోని గుంటూరును చేరగలదని తెలుస్తోంది. అయితే, దాని దిశ ఎలా ఉంటుందో అప్పుడే చెప్పలేమని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఒకవేళ అల్పపీడనం దిశ మార్చుకోకుండా వస్తే ఏపీలో మళ్లీ కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో, వాతావరణ శాఖ జారీ చేయనున్న అలర్ట్స్ ఇప్పుడు కీలకంగా మారనున్నాయి.

# 2 గంటల సలహాకు రూ.11 కోట్లు.. నవ యువ ఇంజనీరింగ్ కంపెనీతో పీకే ఒప్పందం..




హైదరాబాద్: ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఒక్క సలహా కోసం రూ.11 కోట్లు డిమాండ్ చేసిన ఘటన చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఇంజనీరింగ్ కంపెనీ కొత్త ప్రొడక్ట్ మార్కెటింగ్ కోసం ఆయన సలహా కోరగా.. కేవలం రెండు గంటల కన్సల్టేషన్ కోసం ఈ భారీ మొత్తం అడిగినట్లు సమాచారం. 2019లో వైఎస్సార్‌సీపీకి వ్యూహకర్తగా పనిచేసి తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన ప్రశాంత్ కిషోర్, ప్రస్తుతం రాజకీయాలతో పాటు వ్యాపార, సలహా రంగాల్లోనూ కొనసాగుతున్నారు. అయితే ఈ ఫీజు వివరాలు బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది.ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తన వృత్తిపరమైన సేవలకు తీసుకునే భారీ ఫీజు గురించి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారాయి. కేవలం ఒక్క సలహా కోసం ఆయన ఏకంగా రూ. 11 కోట్లు డిమాండ్ చేశారని.. ఆ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నానని ఆయన ఇటీవల స్వయంగా వెల్లడించారు. ప్రశాంత్ కిషోర్ ఈ సలహా సేవలను హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు అందించినట్లు తెలుస్తోంది.నవయుగ కంపెనీ తమ నూతన ఉత్పత్తిని మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు అవసరమైన వ్యూహాలు, సలహా కోసం ప్రశాంత్ కిషోర్ నుంచి కన్సల్టేషన్ కోరింది. వారి ఉత్పత్తిపై ఆలోచనలు పంచుకోవడం, మార్కెటింగ్ టిప్స్, వ్యూహాత్మక సలహా అందించడానికి ప్రశాంత్ కిషోర్ కేవలం రెండు గంటల సమయాన్ని వెచ్చించినందుకు గాను ఈ భారీ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది ఆయన వ్యూహకర్తగా వ్యక్తిగత బ్రాండ్‌కు ఉన్న అపారమైన విలువను స్పష్టం చేస్తుంది. ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం బిహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీని స్థాపించి చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నారు. తన రాజకీయ కార్యక్రమాలకు నిధులు ఎక్కడ నుంచి వస్తున్నాయని ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో ఆయన ఈ ఆదాయ వివరాలను ఇటీవల బయటపెట్టారు. తాను అందుకున్న ఫీజుపై జీఎస్టీ , ఆదాయ పన్ను సక్రమంగా చెల్లించి, మిగిలిన మొత్తాన్ని తన పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన ధైర్యంగా ప్రకటించారు. డొల్ల కంపెనీల నుంచి నిధులు వస్తున్నాయనే ఆరోపణలను ఆయన బలంగా తిప్పికొట్టారు.ప్రశాంత్ కిషోర్ గతంలో 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా పనిచేసి.. ఆ పార్టీ ఘన విజయానికి కీలక భూమిక పోషించారు. దీని ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు విశేష ప్రాచుర్యం లభించింది. ప్రశాంత్ కిషోర్ ఈ అసాధారణ సంపాదన కేవలం ఎన్నికల వ్యూహాలకే పరిమితం కాకుండా.. కార్పొరేట్ రంగంలో కూడా ఆయన వ్యూహాత్మక సలహాకు ఉన్న అత్యధిక డిమాండ్‌ను తెలియజేస్తుంది.

# కలెక్టర్ కాళ్లు మొక్కిన మహిళా రైతు.. న్యాయం చేయండంటూ..

హైదరాబాద్: హుస్నాబాద్‌లో అకాల వర్షం రైతుల కష్టాలను ముంచెత్తింది. అమ్మకానికి తెచ్చిన ధాన్యం డ్రైనేజీలో కొట్టుకుపోవడంతో ఓ మహిళా రైతు గుండెలవిసేలా విలపించింది. ఏడాది కష్టం నీటిలో కలిసిపోయిందని బాధతో రోదించింది. వడ్లను డ్రైనేజీ నుంచి ఎత్తుకుంటూ.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తన వంటి రైతులను ఆదుకోవాలని వేడుకుంది. కలెక్టర్ కాళ్లు మొక్కి న్యాయం చేయాలంటూ కన్నీరుమున్నీరైంది. రైతుల బాధను ప్రతిబింబించిన ఈ ఘటన అందరినీ కదిలించింది.తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలకు హృదయ విదారకమైన దృశ్యం హుస్నాబాద్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంది. వ్యవసాయంపైనే ఆధారపడిన ఒక మహిళా రైతు కళ్లెదుటే తన ఏడాది కష్టం నీటిపాలవడంతో ఆమె గుండెలవిసేలా విలపించిన తీరు అందరినీ కలచివేసింది.హుస్నాబాద్ మండలంలో ఒక్కరోజులో ఏకంగా 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులో ఇంత భారీ స్థాయిలో వర్షం కురవడం ఇదే మొదటిసారి. భారీ వర్షానికి ఇళ్లు, దుకాణాల్లోకి వరద చేరింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసుకున్న వరి ధాన్యం కొట్టుకుపోయాయి. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు అమ్మకానికి తెచ్చిన ధాన్యాన్ని అకాల వర్షం ముంచెత్తింది. కొనుగోలు కేంద్రం ఆవరణలోని వర్షపు నీరు డ్రైనేజీ వైపు మళ్లడంతో.. ఆ నీటి ప్రవాహంలో బస్తాలలోని ధాన్యం కొట్టుకుపోయింది. ధాన్యాన్ని కోల్పోయిన మహిళా రైతు తారవ్వ వెంటనే డ్రైనేజీలోకి దిగి కొట్టుకుపోతున్న వడ్లను ఏరుతూ కన్నీరుమున్నీరుగా రోదించారు. డ్రైనేజీలో కొట్టుకుపోయిన ధాన్యాన్ని దోసిళ్లతో ఏరుకుంటూ ఆమె రోదించిన తీరు ప్రతి ఒక్కరినీ కదిలించింది. ఆమె వద్దకు వచ్చిన కలెక్టర్ కాళ్లు మొక్కి వేడుకుంది. తమను ఆదుకోవాలని కన్నీళ్లతో విన్నవించింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తమకు జీవిత భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేసింది. కలెక్టర్ కాళ్లపై పడి బోరున విలపించిన తారవ్వను స్థానిక ప్రజాప్రతినిధులు ఓదార్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని వారు హామీ ఇచ్చారు.అదే మార్కెట్ యార్డులో తమ ధాన్యం కూడా వర్షానికి పూర్తిగా తడిసిపోయాయని.. వరదలో కొట్టుకుపోయాయని మరో మహిళా రైతు లావుడియా నీలా రోదించారు. కొంచెం కొంచెంగా ధాన్యం మార్కెట్ యార్డుకు తీసుకుపోదాం అంటే.. తన భర్త వినకుండా మొత్తం తీసుకొచ్చి ఇక్కడ ఆరబోశాడని.. ఇప్పుడు పంటంతా వరదలో కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయామని ఆమె రోదించారు. ప్రభుత్వం ఆదుకోకపోతే తమ కుటుంబానికి చావే దిక్కంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటన కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఉన్న లోపాలను, అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెట్టిందని చెప్పుకోవచ్చు. వర్షాలకు రక్షణ కల్పించడానికి సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే రైతులు ఈ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే




స్పందించి నష్టపోయిన రైతులకు సరియైన నష్టపరిహారం అందించాలని.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.మరోవైపు.. భారీ వర్షానికి పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు కూడా నీట మునిగింది. మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన వడ్లన్నీ తడిసిపోయాయి. ఆరబెట్టిన దాదాపు వెయ్యి క్వింటాళ్ల వరి ధాన్యంను వర్షం నీటిలో తడిసి ముద్దయ్యాయి. కొంత ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయాయి. తడిసిన వడ్లను చూసి రైతులు లబోదిబోమంటున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు పట్టించుకుని తమను ఆదుకోవాలని ఖానాపూర్‌కు చెందిన రైతు నారమల్ల నరేష్ వేడుకున్నారు.

# పెళ్లింట తీవ్ర విషాదం.. ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

హైదరాబాద్: వివాహానికని బయలుదేరిన పెళ్లి బృందానికి ఘోర రోడ్డు ప్రమాదం ఎదురైంది. హనుమకొండ జిల్లాలో లారీ ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. పెళ్లి కొడుకు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. సంతోషంగా సాగాల్సిన ప్రయాణం మృత్యు ఒడిలోకి చేరింది.పాపం వారంతా ఎంతో సంతోషంగా పెళ్లికి బయలు దేరారు. కొత్త జంట పెళ్లి బంధంలోకి అడుగుపెట్టింది. నూతన వధూవరులను ఆశీర్వదించడానికి, ఆ పెళ్లి వేడుకలో పాల్గొనడానికి ఎంతో సంతోషంగా బయలు దేరి.. తిరుగు ప్రయాణం అయిన పెళ్లి బృందానికి అనుకోని ప్రమాదం సంభవించింది. అప్పటి వరకు నవ్వులు, కేరింతలతో సంతోషంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా.. ఆర్తనాదాలు, ఏడుపులతో భయంకరంగా మారింది. పెళ్లికి వెళ్దామని బయలుదేరిన వారిని మృత్యువు కబళించింది. రోడ్డు ప్రమాదం రూపంలో పెళ్లి బృందాన్ని విధి బలి తీసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ వివరాలు.. హనుమకొండ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి బృందం ప్రయాణిస్తున్న వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంతో తీవ్ర విషాదం




నెలకొంది. హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం గోపాల్‌పుర్ క్రాస్ రోడ్డు సమీపంలోని నేషనల్ హైవే మీద ఈ యాక్సిడెంట్ జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తున్న బొలేరోని.. బోర్‌వెల్స్ లారీ వెనక నుంచి ఢీకొట్టండంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోగా.. మరో 12 మంది గాయపడ్డారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే వీరిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారిలో ఓ ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరికి చికిత్స అందిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం, సూదన్‌పల్లి గ్రామానికి చెందిన యువతిని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన యువకుడికిచ్చి వివాహం జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో భాగంగా పెళ్లి కుమార్తె తరఫు బృందం.. పెళ్లి కొడుకు ఇంటికి వెళ్లి.. తిరిగి మహబూబాబాద్ వస్తున్నారు. ఈ క్రమంలో దారి మధ్యలో గోపాల్‌పుర్ వద్ద బొలేరో వాహనాన్ని ఆపారు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన ఓ బోర్‌వెల్స్ లారీ.. ఆగి ఉన్న బొలేరోని ఢీకొట్టింది.దీంతో ఘటనాస్థలంలోనే ముగ్గురు మృతిచె ందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. కేసు నమోదు చేసి దర్యాప్తుకు ఆదేశించారు.అయితే ఈ మధ్య కాలంలో తెల్లవారుజామున చోటు చేసుకునే ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. కొన్ని రోజుల క్రితం బెంగళూరు వెళ్తున్న ట్రావెల్ బస్సు ఇలానే ప్రమాదానికి గురై తగలబడిని సంగతి తెలిసిందే. కర్నూలు జిల్లా వద్ద చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో పదుల సంఖ్యలో సజీవదహనం అయ్యారు. వరుస ప్రమాదాలు ప్రజలను భయపెడుతున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా లాభం లేకుండా పోతుంది.

# Former RJD Leader Dularchand Yadav, Lalu's Aide, Shot Dead in Bihar's Mokama



Dularchand Yadav, a former Rashtriya Janata Dal (RJD) leader and close aide of Lalu Prasad Yadav, was killed in Bihar's Mokama on Thursday.The incident occurred when gunfire broke out between two rival groups amid election campaigning. Yadav had been canvassing in support of Jan Suraaj party candidate Piyush Priyadarshi at the time of the clash.According to eyewitnesses, chaos followed as people fled the scene in panic after multiple rounds of firing. Dularchand Yadav sustained a bullet injury to his chest and died instantly.Shortly after the incident, Jan Suraaj candidate Piyush Priyadarshi released a video on Facebook around 3 pm, accusing the Janata Dal (United) nominee from Mokama, Anant Singh, of masterminding the attack.He claimed the violence was a deliberate attempt to disrupt campaigning and intimidate supporters.Dularchand Yadav was a well-known figure in the Mokama Tal region and had long-standing ties with Lalu Prasad Yadav. A former RJD strongman, Yadav was considered influential during the 1990s when Lalu Yadav held power in Bihar.He was also credited with helping build RJD's grassroots organization in the early years of the party. Despite moving away from active politics under the RJD banner, his local influence remained significant.Following reports of the firing, senior police officers including the ASP of Barh, Rural SP, and SSP Patna reached the spot to assess the situation. Security personnel have been deployed in large numbers to maintain order and prevent further unrest.Preliminary findings suggest the clash may have been triggered by an old political rivalry or disputes over regional dominance. Authorities have launched an investigation to identify those involved in the attack.

# JD Vance Hopes His Hindu Wife Usha Converts To Christianity One Day




US Vice President JD Vance expressed his desire for his Hindu-born wife Usha Vance to embrace Christianity one day.During a Turning Point USA event in Mississippi, he shared that he hopes she will be inspired by the faith that changed his life. He mentioned that Usha often joins him at church on Sundays."Now, most Sundays, Usha will come with me to church. As I've told her, and as I've said publicly, and as I'll say now in front of 10,000 of my closest friends — do I hope, eventually, that she is somehow moved by the same thing that I was moved by in church? Yeah, I honestly do wish that because I believe in the Christian gospel and I hope eventually my wife comes to see it the same way," Vance said, responding to a question on whether his wife would eventually "come to Christ."In 2019, JD Vance converted to Catholicism. Before meeting Usha, he identified as either agnostic or atheist. The couple now raises their children within the Christian faith and sends them to a Christian school. Despite his wishes for Usha's conversion, Vance stated that their differing beliefs do not cause marital discord.Vance's comments reflect his personal journey and aspirations for his family. His transformation from agnosticism to Catholicism highlights a significant shift in his spiritual life. He hopes for a similar transformation for Usha but respects her current beliefs.The couple's approach to raising their children underscores their commitment to Christianity. They ensure their kids receive education aligned with Christian values. This decision reflects their shared priority of instilling these principles in their family life.While Vance desires Usha's conversion to Christianity, he acknowledges her autonomy in choosing her faith path. Their marriage remains harmonious despite religious differences. This mutual respect forms the foundation of their relationship.Their story illustrates how couples can navigate religious differences while maintaining unity and respect. It showcases how personal beliefs can coexist within a marriage without causing conflict.

# India, US Ink 10-year Defence Framework Pact As Rajnath Singh Meets Pete Hegseth In Malaysia



Defence Minister Rajnath Singh and US Secretary of War Pete Hegseth formalised a ten-year Defence Framework Agreement in Kuala Lumpur on Friday. This agreement signifies an advancement in India-US strategic and defence cooperation.The signing ceremony, attended by senior officials from both nations, sets a long-term plan for military collaboration, capacity building, and joint projects across the Indo-Pacific region.The meeting took place alongside the ASEAN Defence Ministers' Meeting-Plus (ADMM-Plus), where Singh leads the Indian delegation. His visit to Malaysia also includes discussions with Defence Minister Khaled Nordin and participation in sessions on regional peace and counter-terrorism. India and Malaysia are co-chairs of the Experts' Working Group on Counter Terrorism for 2024-2027, highlighting New Delhi's commitment to promoting stability in the Indo-Pacific.Rajnath Singh described the agreement as the start of a "new chapter" in bilateral defence relations. He expressed confidence that under Hegseth's leadership, India-US relations would grow stronger. "We have held telephonic conversations thrice. I am delighted to be meeting you in person on the sidelines of ADMM-Plus. On this occasion, I feel a new chapter will begin today with the signing of the Defence Framework. I am confident that under your leadership, India-US relations will further strengthen," ANI quoted Rajnath as stating.Hegseth praised the partnership with India, calling it one of the most important US-India relationships globally. He emphasised that their strategic alignment is based on shared interests and mutual trust. "I want to express gratitude to Minister Singh for the partnership we have with India. It's one of the most consequential US-India relationships in the world. Our strategic alignment is built on shared interests, on mutual trust and commitment to a secure and prosperous Indo-Pacific region," he said.The 10-year US-India Defence Framework is ambitious and marks a significant step for both militaries. It provides a roadmap for deeper collaboration ahead and underscores America's long-term commitment to shared security and partnership. "This 10-year US-India Defence Framework is ambitious. It's a significant step for our two militaries, a roadmap for deeper and even more meaningful collaboration ahead. It underscores America's long-term commitment to our shared security and our strong partnership," Hegseth stated.

# Even YouTube Workers Not Safe Anymore!




Several global companies have been undergoing significant sizing down operations in recent times due to the prevailing market situation. It has reached a point where and mega companies like Google are laying off employees.YouTube has announced a major internal change and introduced a Voluntary Exit Program for its employees in the United States. CEO Neal Mohan said the company is reorganizing its product teams into three main divisions Viewer Products, Creator and Community Products, and Subscription Products.This new structure will start from November 5, 2025. The Voluntary Exit Program will allow employees to leave the company on their own choice with a severance package. Mohan made it clear that there will be no forced layoffs as part of this plan.The main reason behind this move is YouTube's focus on the future of artificial intelligence. The company wants to use AI to impr ove every part of its platform, including content discovery, creator tools, and viewer experience.By doing this, YouTube hopes to make its platform smarter and more efficient. The decision also gives employees a smoother way to tra nsition if they do not want to be part of the AI-driven future.For creators, this could bring new tools, better community features, and more focus on subscriptions and paid content. Overall, YouTube's plan shows its preparation for an AI-powered era that benefits both viewers and creators.

# US Fed Rate Cut: What it Means for the Rupee, Oil, and Your Investments




The U.S. Federal Reserve (The Fed), America's equivalent of the Reserve Bank of India (RBI), has decided to cut its main interest rate. This major global financial decision makes borrowing money cheaper in the U.S. and is expected to create significant ripple effects, particularly for the Indian economy.The U.S. economy has been showing signs of sluggishness-specifically, slower job creation and lingering price rises. By lowering the cost of money, the Fed hopes to encourage businesses and consumers to borrow and spend more, thereby injecting life back into the market.The Risk: Some experts worry that making money too cheap could lead to inflation, causing prices to spiral upward and eventually hurting the purchasing power of the common consumer.When U.S. returns fall, Foreign Institutional Investors (FIIs) typically divert capital to markets like India, seeking better returns. This influx of dollars helps to strengthen the Indian Rupee against the dollar. The U.S. rate cut often leads to a weaker U.S. Dollar. Historically, a weak dollar pushes up the global price of crude oil.The increased FII money flows directly into the BSE Sensex and NSE Nifty, supporting the stock market's growth. Since India is a major net importer of oil, higher crude prices lead to a more expensive import bill, which can negate the benefits of the rate cut and make petrol and diesel costlier for the consumer.In the long run, lower global rates can make it slightly cheaper for large Indian companies to borrow money from international markets.igher fuel costs can feed into the prices of goods and services, potentially fueling domestic inflation despite the global rate cut.

# Massive Win: India Beats Australia In World Cup!




History has been created in the ongoing edition of the women's cricket World Cup as the Indian Women's team has beaten the mighty Australian team in the semi finals.The Indian woman managed to beat Australia by a margin of five wickets and completed a comprehensive victory against the previous champions of the World Cup.Australia said a massive target of 339 runs to the Indian Women's team, and this was chased down with nine balls to spare by the Indian team. India scored 340 runs in the second innings and had 5 wickets to spare as well.The hero of the innings was obviously Jemimah Rodrigues as she scored an unbeaten 127 runs and won the game for India. She is an absolute superstar and this innings will go down as one of the best in recent times.This also happens to be the highest successful run chase in the history of women's cricket World Cup. It is great that India could achieve the significant achievement in the home leg of the women's World Cup.This historical crunch will go on as one of the best matches in the history of the World Cup, and that is for certain. Next up, India will have to face South Africa and the finale that is going to be held on Sunday.

# Official: 2790 Indians Deported From US!



It is already known that the President of United States, Donald Trump has taken a pretty strong stand against the legal immigration and he is doing everything in his power to restrict the same.In this context, something very interesting is happening now as the latest official statistics that are presented by the author authorities are suggesting that a substantial number of Indians have been deported from U.S.A ccording to the latest communication from the authorities, as many as 2790 Indians have been devoted from the United States till now.As if that is not enough, another hundred illegal Indian enemy immigrants have further been deported from the United Kingdom and this adds to the list of prosecuted immigrants.Since January this year, we have had over 2790 Indian nationals who did not meet the criteria. They were illegally staying there, and we verified their credentials, their nationality, and they have returned.This is the status as of yesterday. From the UK side, this year, we have had around 100 Indian nationals who have been deported after their nationality was duly verified by us, the statement from the MEA Spokesperson Randhir Jaiswal says.With the United States administration, taking further measures to restrict the legal immigration population, we could be expecting a further spike in the near future.


# Salman Khan Meets Revanth Reddy!



Bollywood superstar Salman Khan met Telangana Chief Minister Revanth Reddy in Mumbai on Thursday evening for a cordial and productive discussion. The meeting focused on the State's rapid progress and its growing reputation as one of India's most dynamic regions.Reportedly, Salman Khan appreciated the Telangana Government's strong development vision and the various people-centric initiatives that are transforming the State under the leadership of Revanth Reddy.Impressed by the government's focus on innovation, infrastructure, and inclusive growth, Salman Khan praised the Chief Minister for his dedication to building a modern and prosperous Telangana. He expressed his admiration for the State's achievements in technology, industry, and cultural development, describing Telangana as a model for progress in India.Salman Khan also assured the Chief Minister that he would take the message of "Telangana Rising" to the global stage. He promised to help promote the State's vibrant image and success stories across international platforms.The meeting reflected a shared vision of projecting Telangana's strength, creativity, and opportunities to the world, marking a meaningful connection between cinema and governance in showcasing India's most forward-looking State.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ఓడిన చోటే గెలిచిన జెమీమా..! ముంబై క్లబ్ సభ్యత్వం రద్దు వివాదమేంటి ?




జెమీమా రోడ్రిగ్స్.. నిన్న నవీ ముంబైలో జరిగిన మహిళల క్రికెట్ ప్రపంచకప్ సెమీస్ లో ఆస్ట్రేలియాపై సెంచరీతో అజేయంగా నిలిచి భారత్ ను ఫైనల్లోకి తీసుకెళ్లిన ఈ యువ కెరటం పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. భారత్ లో క్రికెట్ కేంద్రంగా ఉన్న ముంబై నుంచి క్రికెటర్ గా ఎదిగిన జెమీమా నిన్న సొంతగడ్డపై సాధించిన సెంచరీ ఆమెను మేటి క్రికెట్ క్రీడాకారిణుల జాబితాలో నిలబెట్టింది. అయితే అదే సమయంలో గతేడాది అదే ముంబైలో ఆమె ఎదుర్కొన్న ఓ అవమానాన్ని కూడా తెరపైకి తెచ్చింది.నిన్న ఆస్ట్రేలియాతో జరిగిన ఐసీసీ మహిళల ప్రపంచ కప్ సెమీ-ఫైనల్‌లో జెమీమా అజేయంగా 127 పరుగులు చేసి భారత్‌ను చారిత్రాత్మక ఛేజ్ లో నిలబెట్టడమే కాకుండా టోర్నీలో ఫైనల్ బెర్తును ఖరారు చేయించింది. గతేడాది ఇదే సమయంలో ఆమె అదే ముంబైలో ఎదుర్కొన్న ఓ అవమానం తర్వాత నెలల తరబడి చేసిన పోరాటం, విమర్శలు, క్లబ్ వివాదం తర్వాత సాధించిన ఈ విజయం జెమీమాను తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది. అందుకే నిన్న మ్యాచ్ లో భారత్ గెలవగానే జెమీమా ఉద్వేగాన్ని అస్సలు ఆపుకోలేకపోయింది.గతేడాది అక్టోబర్ నెలలో అంటే కచ్చితంగా ఏడాది క్రితం జెమిమా రోడ్రిగ్స్ గౌరవ సభ్యత్వాన్ని ముంబైలోని ఖర్ జింఖానా క్లబ్ రద్దు చేసింది. జెమీమా తండ్రి రోడ్రిగ్స్ ఆమెకు క్లబ్ ను ప్రైవేట్ కార్యక్రమాలకు నిర్ణీత రుసుము చెల్లించి వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, అక్కడ మతపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనేది ఇక్కడ ఆరోపణ. అయితే ఈ ఆరోపణల్ని జెమీమా, తండ్రి రోడ్రిగ్స్ ఖండించినా ఫలితం లేదు.జెమీమా రోడ్రిగ్స్ ఇలా ముంబై ఖర్ జింఖానా క్లబ్ సభ్యత్వం రద్దుతో పాటు తీవ్ర విమర్శలు కూడా ఎదుర్కొంది. ఇందులో ఆమె మతం పేరుతో ఎక్కువ విమర్శలు ఎదుర్కొంది. దీన్నుంచి బయటపడేందుకు జెమీమా చాలా కష్టపడింది. జట్టులో స్థానం కూడా కోల్పోయింది. చివరికి తన మేటి ప్రదర్శనతో తిరిగి జట్టులోకి రాగలిగింది. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంది. కీలకమైన ఆస్ట్రేలియాతో సెమీస్ మ్యాచ్ లో సెంచరీతో అదరగొట్టింది. చివరికి సెంచరీ కొట్టినా లైట్ తీసుకుంది. మ్యాచ్ గెలిపించి తానేంటో నిరూపించుకుంది. దీని వెనుక ఏడాదిగా ఆమె పడిన బాధ, పట్టుదల, ఉద్వేగం ఇలా చాలానే ఉన్నాయి.

# ఫైనల్ రద్దయితే.. విజేత ఎవరంటే?

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 తుది దశకు చేరుకుంది. ఆదివారం నవీ ముంబై వేదికగా జరిగే ఫైనల్‌తో ఈ మెగా టోర్నీకి తెరపడనుంది. టైటిల్ ఫైట్‌కు టీమిండియాతో పాటు సౌతాఫ్రికా అర్హత సాధించాయి. తొలి సెమీఫైనల్లో ఇంగ్లండ్‌ను మట్టికరిపించి సౌతాఫ్రికా ఫైనల్ చేరగా.. రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆసీస్‌ను భారత్ చిత్తు చేసింది. 339 పరుగుల రికార్డ్ లక్ష్యాన్ని ఛేదించి సగర్వంగా ఫైనల్ చేరింది.అయితే ఫైనల్ మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. భారీ వర్షం లేకున్నా.. చిరు జల్లులు మ్యాచ్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంది. గురువారం జరిగిన రెండో సెమీఫైనల్లో కూడా చిరు జల్లులు పడ్డాయి. కానీ మ్యాచ్‌కు ఎలాంటి అంతరాయం కలగలేదు. కానీ ఆదివారం 30-60 శాతం వర్షం పడే ఛాన్స్ ఉందని ఆక్యూవెదర్ పేర్కొంది. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 30 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా 25 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటాయని అంచనా వేసింది. అయితే ఈ మ్యాచ్‌కు సోమవారం(నవంబర్ 3) రిజర్వ్‌డేగా కేటాయించారు.ఆదివారం కనీసం 20 ఓవర్ల ఆట సాధ్యం కాకపోతే.. ఆగిపోయిన ఓవర్ల నుంచే రిజర్వ్ డే అయిన సోమవారం ఆటను కొనసాగిస్తారు. ఒక సారి టాస్ వేస్తే.. ఆ మ్యాచ్‌ను లైవ్‌గా పరిగణిస్తారు. దురదృష్టకరమైన విషయం ఏంటంటే సోమవారం కూడా వర్షం పడే ఛాన్స్ ఉంది. అయితే మ్యాచ్ రద్దయ్యే భారీ వర్ష సూచన అయితే లేదు. ఇది అభిమానులకు ఉపశమనం ఇస్తోంది.ఒకవేళ రిజర్వ్ డే కూడా ఆట సాధ్యం కాకుండా మ్యాచ్ రద్దయితే ఐసీసీ రూల్స్ ప్రకారం ఇరు జట్లను విజేతగా ప్రకటిస్తారు. రెండు రోజుల్లో డక్‌వర్త్ లూయిస్ పద్దతిన ఇరు జట్లు కనీసం 20 ఓవర్లు ఆడేలా చూస్తారు. అది కూడా సాధ్యం కాకపోతేనే మ్యాచ్‌ను రద్దు చేస్తారు. కానీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీ ఫైనల్‌కు అలాంటి పరిస్థితి అయితే లేదు. 20 ఓవర్ల చొప్పున కనీసం 20 ఓవర్ల ఆట అయినా సాధ్యమవుతుంది.పటిష్టమైన ఆసీస్ ఓడించి ఫైనల్ చేరిన భారత్ ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. ఫైనల్లో సౌతాఫ్రికాని ఓడించడం భారత్‌కే ఏం కష్టం కాకపోవచ్చు. కానీ సెమీఫైనల్ తరహాలో సమష్టిగా రాణిస్తేనే విజయం దక్కుతుంది. క్రీజులో సెట్ అయిన బ్యాటర్ చివరి వరకు ఉండాలి. కట్టడిగా బౌలింగ్ చేయాలి. భారత్ తరహాలో సౌతాఫ్రికా కూడా ఇప్పటి వరకు మహిళల వన్డే ప్రపంచకప్ గెలవలేదు. ఆ జట్టు కూడా తొలి టైటిల్ కోసం గట్టిగా పోరాడనుంది.సౌతాఫ్రికా జట్టు గ్రూప్ దశలో 7 మ్యాచ్‌లలో 5 గెలిచి సెమీఫైనల్ చేరగా.. భారత్ జట్టు మాత్రం 7 మ్యాచ్‌ల్లో 3 గెలిచి 3 ఓడింది. ఒక మ్యాచ్ వర్షంతో రద్దయ్యింది. సౌతాఫ్రికా జట్టులో కెప్టెన్ లారా వోల్వార్ట్ అద్భుతమైన ఫామ్‌లో ఉండగా.. టీమిండియాలో స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, యువ ఆటగాళ్ల నిలకడైన ప్రదర్శన టీమిండియాకు ప్రధాన బలంగా మారింది. సొంత మైదానంలో ప్రేక్షకుల మద్దతు కూడా భారత జట్టుకు గొప్ప ప్రేరణ అవుతుంది. అంతేకాకుండా నవీ ముంబై వేదికగానే గత నాలుగు మ్యాచ్‌లను భారత్ ఆడటం కలిసొచ్చే అంశం. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:00 గంటలకు ఫైనల్ మ్యాచ్ ప్రారంభమవుతుంది. అరగంట ముందు 2:30 గంటలకు టాస్ వేస్తారు.

# ‘జైలర్ 2’ లో బాలయ్య ఉన్నట్లా? లేనట్లా?



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దర్శకత్వంలో జైలర్ 2 శర వేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్ట్ మొదలైన నాటి నుంచి సినిమాలో నటసింహ బాలకృష్ణ ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. జైలర్ మొదటి భాగంలో కొనసాగిన కామియో పాత్రలతో పాటు అదనంగా బాలయ్య రోల్ కూడా ఉంటుందని ప్రచారం అంతకంతకు హీటెక్కుతోంది. మిగతా కామియోల కంటే బాలయ్య పాత్ర నిడివి కూడా ఎక్కువగా ఉంటుందని చర్చ జోరుగా సాగుతోంది. కృష్ణదేవ్ అనే పాత్రలో కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.అయితే బాలయ్య నటిస్తున్నారా? లేదా? అన్నది మాత్రం ఇంత వరకూ అధికారికంగా మేకర్స్ ప్రకటించలేదు. చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంటున్నా? అధికారిక ధృవీకరణ లేకపోవడంతో ఆయన నటిస్తున్నారా? లేదా? అన్న ప్రచారం మొదలైంది. ఈ విషయంపై బాలయ్య కూడా ఎక్కడా స్పందించలేదు. అయితే ఓ సందర్భంలో దర్శకుడు నెల్సన్ ని అడిగితే ఆయన కూడా సరైన వివరణ ఇవ్వలేదు. కానీ భాగమైతే బాగుంటుందని తాము కూడా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ అధికారకంగా వివరణ లేకపోవడంతో సందేహాలకు తావిచ్చినట్లు అయింది.అయితే మొదటి భాగంలో కామియో పాత్రలను కూడా నెల్సన్ రివీల్ చేయలేదు. మోహన్ లాల్, శివకుమార్, జాకీ ష్రాఫ్, ఉపేంద్ర పవర్ ఫుల్ పాత్రలు పోషించినా విషయాన్ని ఎక్కడా రివీల్ చేయలేదు. ముత్తవేల్ పాండియన్ (రజనీకాంత్) కష్టకాలంలో ఉన్న సమయంలో అప్పటికప్పుడు తెరపైకి వచ్చిన పవర్ ఫుల్ పాత్రలవి. ఈ నేపథ్యంలో బాలయ్య పాత్ర విషయంలో కూడా నెల్సన్ అలాంటి సస్పెన్సే కొనసాగిస్తున్నారా? అన్నది మరో సందేహం. అయితే బాలయ్య సినిమాలో భాగమవుతున్నారని ముందే రివీల్ చేస్తే తెలుగు మార్కెట్ పరంగా భారీగా కలిసొస్తుంది.సినిమాలో బాలయ్య నటిస్తున్నారనే విషయం తెలిస్తే బోలెడంత ప్రచారం దక్కుతుంది. ఓపెనింగ్స్ కు కలిసొస్తుంది. ఒకవేళ బాలయ్య ఎంట్రీ నిజమే అయితే నెల్సన్ చివరి నిమిషయంలో రివీల్ చేస్తారా? లేక నేరుగా సినిమా థియేటర్లోనే సర్ ప్రైజ్ చేస్తారా? అన్నది చూడాలి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జూన్ లో రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే.

# రష్మికకి 5వ రూ.100 కోట్లు సాధ్యమేనా...?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఇటీవల థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ రష్మిక మందన్న ఉందన్న కారణంతో ప్రేక్షకులు థియేటర్‌కి వెళ్లి చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సినిమాకు రష్మిక హీరోయిన్ కావడంతో మంచి బజ్ క్రియేట్ అయింది. దాంతో మొదటి రోజే భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాకు వచ్చిన టాక్ తో సంబంధం లేకుండా మొదటి రెండు మూడు రోజులు సాలిడ్ కలెక్షన్స్‌ను థామా సినిమా రాబట్టింది. హర్రర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు మాత్రమే కాకుండా, రష్మిక మందన్నపై అభిమానంతో థామా సినిమాను చూసిన వారు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు థామా సినిమా వంద కోట్ల క్లబ్‌లో చేరడంతో రష్మిక అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. థామా సినిమా విజయం క్రెడిట్ పూర్తిగా రష్మిక మందన్న ఖాతాలో ఆమె ఫ్యాన్స్ వేస్తున్నారు.థామా సినిమాలో హీరోగా నటించిన విక్కీ కౌశల్ గతంలో ఎప్పుడూ చూడని విధంగా ఓపెనింగ్స్‌ను చవిచూశాడు. అందుకు కారణం ఖచ్చితంగా రష్మిక మందన్న అంటూ చాలా మంది సినీ విశ్లేషకులు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. థామా సినిమా ఇప్పటి వరకు రూ.130 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం ద్వారా రష్మిక ఈ ఏడాది మరో వంద కోట్ల సినిమాను తన ఖాతాలో వేసుకుంది. గత ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన హీరోయిన్‌గా రికార్డ్ సొంతం చేసుకోగా, ఈసారి ఏకంగా నాలుగు సినిమాలతో ప్రతి సినిమా వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించిన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. హీరోయిన్‌గా రష్మిక మందన్న త్వరలో ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. పాన్ ఇండియా మూవీగా రాబోతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఫలితంపై అందరి దృష్టి ఉంది.రష్మిక మందన్న హీరోయిన్‌గా రూపొందిన ఈ లేడీ ఓరియంటెడ్ మూవీకి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించాడు. అల్లు అరవింద్ సమర్పణలో రూపొందిన ఈ సినిమా టీజర్‌కి విజయ్ దేవరకొండ ఇచ్చిన వాయిస్ ఓవర్ అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఆకట్టుకునే అందం తో పాటు, నటనతోనూ మెప్పిస్తాను అన్నట్లుగా రష్మిక మందన్న మరోసారి ఈ సినిమాతో ఆకట్టుకుంటుంది అంటూ అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. తెలుగులో మాత్రమే కాకుండా ఈ సినిమాను అన్ని భాషల్లో విడుదల చేయబోతున్నారు. కనుక వంద కోట్ల మార్కెట్ పెద్ద కష్టం ఏమీ కాదు అని విశ్లేషకులు అంటున్నారు. రష్మిక మందన్న గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు అయ్యాయి. నవంబర్ 7న విడుదల కాబోతున్న ఈ సినిమా కూడా రూ.100 కోట్లు, అంతకు మించి వసూళ్లు చేస్తే రష్మిక ఖాతాలో ఒక్క క్యాలెండర్ ఇయర్ లో ఏకంగా అయిదు వంద కోట్ల సినిమాలు పడ్డట్లు అవుతాయి. ఇప్పటికే ఛావా, సికిందర్, కుబేరా, థామా సినిమాలు వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు నమోదు చేశాయి. సికిందర్, థామా సినిమాలు టాక్ పరంగా యావరేజ్ అనిపించుకున్నా, సినిమాకు ఉన్న స్టార్ కాస్ట్ నేపథ్యంలో వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించాయి. అందుకే ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సైతం వంద కోట్ల వసూళ్లు సాధిస్తే ఒకే ఏడాది అయిదు సినిమాలతో వంద కోట్ల వసూళ్లు సాధించిన హీరోయిన్‌గా రకుల్‌కు అరుదైన రికార్డ్ ఉంటుంది అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరి ది గర్ల్ ఫ్రెండ్ ఫలితం ఎలా ఉంటుంది అనేది చూడాలి.

# విశ్వక్ సేన్.. నెక్స్ట్ ఎవరు?



టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ గురించి అందరికీ తెలిసిందే. ఎప్పుడూ కొత్త ప్రయోగాలకు సిద్ధంగా ఉండే హీరోల్లో ఆయన టాప్ ప్లేస్ లో ఉంటారనే చెప్పాలి. సొంత టాలెంట్ తో ఎదిగిన హీరోగా ఇప్పటికే మంచి గుర్తింపు సంపాదించుకున్న విశ్వక్.. విభిన్నమైన కంటెంట్ తో ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటారు.రిజల్ట్ తో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు కొత్త చిత్రాలతో సందడి చేస్తుంటారు. గత ఏడాది గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విశ్వక్ సేన్.. తన యాక్టింగ్ తో అందరినీ అలరించారు. రీసెంట్ గా లైలా మూవీతో థియేటర్స్ లో సందడి చేశారు మాస్ కా దాస్.కెరీర్ లో తొలిసారి లేడీ గెటప్ లో కనిపించిన విశ్వక్.. ఇప్పుడు తన తదుపరి సినిమాల విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం జాతిరత్నాలు ఫేమ్ కేవీ అనుదీప్ తో వర్క్ చేస్తున్న సంగతి విదితమే. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఫంకీ మూవీతో బిజీగా ఉన్నారు.ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసిన ఆ సినిమాతో క్రిస్మస్ కానుకగా థియేటర్స్ లోకి రానున్నారు. అయితే ఫంకీ మూవీ సెట్స్ పై ఉండగా.. నెక్స్ట్ చేయాల్సిన సినిమాలను లైన్ లో ఆయన పెడుతున్నారు. రీసెంట్ గా పలువురు డైరెక్టర్స్ తో వర్క్ చేస్తారని.. సినీ వర్గాల్లో టాక్ వినిపించినప్పటికీ ఎలాంటి ప్రకటన రాలేదు.ఇప్పుడు ఓ సినిమాను విశ్వక్ సేన్ ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. డైరెక్టర్ కిషోర్ రెడ్డి తో వర్క్ చేయనున్నట్లు సమాచారం. ఆయన ఇటీవల స్క్రిప్ట్ లైన్ ను మాస్ కా దాస్ కు నెరేట్ చేశారని వినికిడి. అయితే స్టోరీకి ఫిదా అయిన యంగ్ హీరో.. ఫుల్ స్క్రిప్ట్ ను రెడీ చేయమని చెప్పారట. దీంతో కిషోర్ రెడ్డి ఫైనల్ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నారని వినికిడిఫైనల్ నెరేషన్ అయిన తర్వాత అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని సమాచారం. అప్పుడే సినిమాకు సంబంధించిన పలు వివరాలు కూడా ప్రకటించనున్నారని తెలుస్తోంది. అయితే కిషోర్ రెడ్డి.. యంగ్ హీరో శర్వానంద్ నటించిన శ్రీకారం మూవీతో డైరెక్టర్ గా మారారు. ఆ సినిమాతో మంచి విజయం అందుకున్నారు. కానీ ఇప్పటి వరకు మరో సినిమా చేయలేదు. ఇప్పుడు విశ్వక్ సేన్ మూవీ పనులతో బిజీ అయ్యారు.

# సితారతో రిషబ్.. ఫ్యూజులు ఔట్ అవ్వడం ఖాయమా..?



కన్నడ పరిశ్రమ నుంచి కాంతారా, కాంతారా చాప్టర్ 1 తో పాన్ ఇండియా లెవెల్ లో సంచలనాలు సృష్టిస్తున్నాడు. ఆ రెండు సినిమాలతో తన యాక్టింగ్ విశ్వరూపంతో పాటు డైరెక్షన్ టాలెంట్ కూడా చూపించాడు రిషబ్ శెట్టి. ఐతే రిషబ్ నెక్స్ట్ బిగ్ ప్రాజెక్ట్స్ రెండు టాలీవుడ్ లో రూపొందించబడుతున్నాయి. ఆల్రెడీ సూపర్ హిట్ ఫ్రాంచైజీ హనుమాన్ సీక్వెల్ లో రిషబ్ శెట్టి నటిస్తున్నాడని తెలిసిందే. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా విషయంలో ప్లానింగ్ అంతా నెక్స్ట్ లెవెల్ లో ఉందని తెలుస్తుంది.ఇక ఆ సినిమాతో పాటు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగ వంశీ నిర్మాణంలో రిషబ్ శెట్టితో ఒక భారీ సినిమా రాబోతుంది. ఆ సినిమా పీరియాడికల్ స్టోరీతో రాబోతుంది. ఆకాశవాణి సినిమాతో దర్శకుడిగా పరిచయమైన అశ్విన్ గంగరాజు ఈ సినిమాను డైరెక్ట్ చేస్తాడని తెలుస్తుంది. రిషబ్ శెట్టి ఓకే చేశాడంటే సినిమా స్టోరీ కచ్చితంగా డిఫరెంట్ గా ఉంటుందని తెలుస్తుంది.రిషబ్ శెట్టి కూడా ఇదివరకు తెర మీద ఎప్పుడు చూడని కథలనే ఎంపిక చేసుకుంటున్నాడు. పీరియాడికల్ కథలో కొత్త స్టోరీతో సితార బ్యానర్ లో రిషబ్ శెట్టి సినిమా వస్తుందని తెలుస్తుంది. ఈ సినిమా కోసం భారీ సెట్లు కూడా వేస్తున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా లో రిషబ్ రోల్ మరోసారి ఆడియన్స్ కి పూనకాలు తెప్పించేస్తుందట. ఓ పక్క జై హనుమాన్ లో రిషబ్ హనుమాన్ రోల్ లో సర్ ప్రైజ్ చేయబోతున్నాడు.మరోపక్క సితార తో కలిసి ఒక పీరియాడికల్ మూవీ చేస్తున్నాడు. ఈ రెండు సినిమాలతో రిషబ్ టాలీవుడ్ లో నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెచ్చుకోనున్నాడు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా లెవెల్ లో భారీ హిట్లు కొడుతున్నాయి. రిషబ్ శెట్టితో తెలుగు మేకర్స్ సిల్వర్ స్క్రీన్ పై మరిన్ని అద్భుతాలు చేయాలని చూస్తున్నారు. రిషబ్ కూడా టాలీవుడ్ లో తనకు వస్తున్న ఈ అవకాశాలతో నెక్స్ట్ లెవెల్ పర్ఫార్మెన్స్ తో అదరగొట్టాలని చూస్తున్నాడు.సితార నాగ వంశీ బ్యానర్ లోనే రిషబ్ శెట్టి సినిమా అత్యంత భారీ బడ్జెట్ తో వస్తుందని తెలుస్తుంది. ఈ సినిమా విషయంలో రిషబ్ శెట్టి ఇన్వాల్వ్ మెంట్ కూడా సినిమాపై మరింత బజ్ పెంచేస్తుంది. ఆల్రెడీ తానొక డైరెక్టర్ గా సెన్సేషన్ క్రియేట్ చేశాడు కాబట్టి రాబోతున్న ఈ సినిమాలు కూడా తప్పకుండా రిషబ్ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉంటాయని చెప్పొచ్చు. రిషబ్ శెట్టి ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో వస్తున్న జై హనుమాన్ ని జనవరి నుంచి మొదలు పెట్టే ప్లానింగ్ లో ఉండగా ఆ సినిమాతో ఈక్వెల్ గా ఈ పీరియాడికల్ సినిమా చేస్తారని తెలుస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా 2027 లో రిలీజ్ ఉండే ఛాన్స్ ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM